నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24 అక్టోబర్ 2025




## పలు శుభకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**ఖమ్మం, అక్టోబర్ 23(నినాదం):** కామేపల్లి మండలం గోవిందరాల బంజర గ్రామానికి చెందిన ఆడెపు బిక్షపతి - నాగమణి దంపతుల కూతురు పుష్పాలంకరణ వేడుకతో పాటు కుమారుడు పంచ కట్టు ఫంక్షన్ మరియు కామేపల్లికి చెందిన షేక్ పాషా - రెహానా దంపతుల కూతురు చి. రిమిష మరియు కుమారుడుచి. యాసిన్ ల హాఫీక వేడుక మరియు ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కుర్రి లింగయ్య -ఉప్పమ్మ ల మనవరాలు చి. లోహితకు పుష్పాలంకరణ వేడుక మరియు మనవడు చి. మనోజ్ కు పంచ కట్టు వేడుక మరియు గార్ల మండలం బుద్ధారం గ్రామానికి చెందిన భయ్య భరత్ -సరిత దంపతుల కూతురు చి. త్రిదర ఓణీల ఫంక్షన్ మరియు కుమారుడు చి. భాను ప్రకాష్ యాదవ్ పంచ కట్టు వేడుక ల కార్యక్రమాలు స్థానిక ఫంక్షన్ హాల్స్ గురువారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని చిరంజీవు లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వేడుక సందర్భంగా కొంతమంది యాదవులు గొర్రెల పెంపకం దారుల సమస్యలను ప్రస్తావించగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా యాదవులు పోటీ చేసిన చోట తప్పకుండా యాదవులు వేసి గెలిపించుకోవాలని, తదనంతరం యాదవుల సమస్యలపై మన ఖమ్మం జిల్లా మంత్రివర్యులు ద్వారా రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం ఉందని, పాడి పశువుల లాగా ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల పెంపకం దారులకు నేత కార్మికులకు గీత కార్మికులకు మత్స్య కార్మికులకు ఇస్తున్న విధంగా ఎక్స గ్రేషియా మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రెండు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, ఎన్సిడిసి స్కీమును పునరుద్ధరించాలని తదితర యాదవుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతోటి అచ్చయ్య ముత్తబోయిన రామ్మూర్తి, మాజీ ఎంపిటీసీ సునీత లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కవిరాజు మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, మంద రాములు బాబు సింగ్, బిచ్చు, నరేష్ వెంకట్ రాములు, షేక్ సైదాబీ, జిక్కుల అప్పారావు, పాటిబండ్ల ప్రసాదు, కేశగాని శ్రీను, పాపయ్య జల్లి రాములు, మంచాల వెంకన్న రామదాసు, నరసింహారావు అర్జున్ మరియు తదితరులు పాల్గొన్నారు

### భలే మంచి రోజు కార్యక్రమ కోఆర్డినేటర్
## విజయసారధి అస్తమయం




**ఖమ్మం, అక్టోబర్ 23(నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లా సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటున్న భలే మంచి రోజు సంగీత విభావరి కార్యక్రమ కోఆర్డినేటర్ విజయ సారధి బుధవారం మరణించారు. గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ హైదరాబాదులో బుధవారం విజయ సారథి మరణించగా గురువారం ఖమ్మంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. 1997 నుంచి సుధాస్ ఎంటర్టైన్మెంట్స్ అధినేత శర గోపం సుదర్శన్ తో కలిసి గత 28 ఏళ్లుగా ఖమ్మంలో విజయ సారధి భలే మంచి రోజు సంగీత విభావరిని వీణుల విందుగా రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిర్వహించారు. 2022లో సుప్రసిద్ధ నేపథ్యగాయని పి సుశీల ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడంతోపాటు గతంలో జిక్కి, ఆనంద్ , తనికెళ్ల భరణి తదితర సుప్రసిద్ధ సినీ ప్రముఖులను ఆహ్వానించి భలే మంచి రోజు ప్రతిష్టను ఇనుమడింప చేశారు. విజయ సారథి మరణం పట్ల సుధాస్ ఎంటర్టైన్మెంట్స్ అధ్యక్షులు డాక్టర్ టి వాసుదేవ్, ప్రధాన కార్యదర్శి శరగోపం సుదర్శన్, వినీల సుదర్శన్, కళాకారులు, సంగీత ప్రియులు నివాళి అర్పించారు.




## 42వ రోజు కొనసాగుతున్న డైలీ వేజ్ వర్కర్స్, కాంటినిజెంట్ వర్కర్ల నిరవధిక సమ్మె

**మధిర, అక్టోబర్ 23 (నినాదం):** గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటి నింజంట్ వర్కర్లు, మధిర ఎస్టి గర్ల్స్, ఎస్టి బాయ్స్ హాస్టల్స్ లోని డైలీ వర్కర్లు మధిర ఎస్టి గర్ల్స్ హాస్టల్ ఎదురుగా తమ సమస్యల పరిష్కారం కోసం గత 42 రోజుల నుండి నిరవధిక సమ్మె ను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కే పద్మ, ఈ శాంత, భారతి, పి మరియమ్మ, ఆర్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీని సీజ్ చేసిన పోలీసులు



**దమ్మపేట, అక్టోబర్ 23(నినాదం):** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న లారీని స్థానిక పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం మందలపల్లి ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఆంధ్రా రాష్ట్రం కొవ్వూరు ఇసుక ర్యాంపు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్ర సరిహద్దు గ్రామాలకు 28 టన్నులు ఇసుక సరఫరా చేస్తున్న లారీ ను స్వాధీన పరుచుకుని స్టేషన్ కు తరలించారు. రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రెవెన్యూ శాఖ పనితీరుపై కలెక్టర్ సీరియస్

### 15 రోజులలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి...
### విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
### రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం):** పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టర్ కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని, సిబ్బంది పనితీరు చాలా వరకు ఇంప్రూవ్ కావాల్సి ఉన్నదని, రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రెవెన్యూ సదస్సుల ద్వారా ఖమ్మం డివిజన్ పరిధిలో సాదా బైనామా మినహాయించి వచ్చిన దరఖాస్తులు 4 నెలలు గడిచిన తర్వాత కూడా ఖమ్మం డివిజన్, కల్లూరు డివిజన్ పరిధిలో ఇంకనూ పెండింగ్ ఉండటానికి గల కారణాలను కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులలో కొన్ని దరఖాస్తులు మాత్రమే భూ భారతిలో అప్ డేట్ కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల తీవ్ర అలసత్వంగా వ్యవహరిస్తున్నారని, పని చేయడం ఇష్టం లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఎదురు చూసేలా చేయవద్దని కలెక్టర్ తెలిపారు.అటవీ - రెవెన్యూ శాఖ వివాదాస్పద భూములకు సంబంధించిన దరఖాస్తులను ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సర్వే చేయించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ హెచ్చ రించారు.నూతన అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి అసైన్మెంట్ కమిటీకి పంపాలని అన్నారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తులకు 100 శాతం నోటీస్ జనరేట్ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.మండలంలో తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఏ సిబ్బంది కూడా తప్పు చేయ కుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం, జవహర్ ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ స్టేజి 2 వంటి నీటిపారుదల ప్రాజెక్టు పనుల భూ సేకరణపై కలెక్టర్ చర్చించారు. పెండింగ్ ఎంజాయ్ మెంట్ సర్వే వేగంగా పూర్తి చేయాలని, మెరుగైన పరిహారం అందుతుందని రైతులను ఒప్పించి సర్వే పూర్తయ్యేలా చూడాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13 పనులు పూర్తి కావడం చాలా కీలకమని, దీనికి సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులతో సానుకూలంగా చర్చించి వారికి మెరుగైన పరిహారంఅందించి భూ సేకరణ జరిగేలా చూడాలని అన్నారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి అవస రమైన భూ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. భూ సర్వే పనులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ సంబంధిత మండల సర్వేయర్ తో సమన్వయం చేసుకోవాలని అన్నారు. 15 రోజులలో పెండింగ్ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు.మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సకాలంలో జారీ చేయాలని, ప్రజలు తమ జనన, ఆదాయ, కుల ధృవీకరణ, నివాస, డెత్ ఇతర మీ సేవా సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావద్దని, ప్రతిరోజు మీ సేవా దరఖాస్తులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ శాఖల వద్ద అందు బాటులో ఉన్న బడ్జెట్ ఆధారంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఖమ్మం డివిజన్ పరిధిలో బడ్జెట్ ఉన్నప్పటికీ దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.కల్లూరు



డివిజన్ పరిధిలో బడ్జెట్ తక్కువగా వస్తుందని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయం పరిధిలో పెండింగ్ ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యేల సమయం తీసుకుని త్వరగా పంపిణీ చేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తహసిల్దార్ తమ మండల పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ప్రోహిబిటెడ్ భూముల జాబితా వివరాలను సెక్షన్ 22 ఏ1 క్రింద నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సరస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆమోదించిన దరఖాస్తులను ఆన్ లైన్ భూ భారతి పోర్టల్ లో ఇప్పటివరకు కొన్ని మాత్రమే దరఖాస్తులు మాత్రమే అప్ డేట్ చేశారని, మిగిలిన ఆమోదించిన దరఖాస్తులను వెంటనే ఆన్ లైన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ చరిత్రలో అతిపెద్ద బౌద్ధ స్తూపం
## నేలకొండపల్లికి ఘన కీర్తి





**పాలేరు అక్టోబర్. 23 (నినాదం)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల,తెలంగాణలో అతిపెద్ద స్తూపమైన బౌద్ధ స్తూపం,నేలకొండపల్లి మండల భక్త రామదాసు జన్మస్థల, పరిధిలో ఉండటం ఒక్క విశేషం. స్థానికులందరూ ఆ రూపాన్ని ఎర్రదిబ్బ గా పిలుస్తుంటారు. కానీ తెలంగాణలో అతి పెద్ద బౌద్ధ మహా స్తూపమది.నేలకొండపల్లి సమీపంలో ఇక్ష్వాకుల కాలంలో నిర్మితమైన ఈ మహాస్తూపం రెండో శతాబ్దం నాటిదని చరిత్రకారులు గుర్తించారు.బుద్ధునికి సంబంధించి అనేక పవిత్ర అవశేషాలతో అర్ధ గోళాకృతిలో నిర్మి తమైనవే బౌద్ధస్తూపాలు, పురావస్తుశాఖ ఆధ్వర్యంలో 1976, 1984-95 సంవత్సరాల మధ్యకాలంలో జరిపిన తవ్వకాల్లో మహాస్తూపం చుట్టూ బుద్ధుని ప్రతిమలు, చైత్యాలు,కంచుతో చేసిన పద్మపాణి విగ్రహం,చిన్న స్తూపం,మట్టి బొమ్మలు మృణ్మయ పాత్రలు శాతవాహనులు ఇక్ష్వాకులు,విష్ణుకుండినటీకాలం నాటి నాణేలు లభ్యమయ్యాయి.స్తూప పరిసరాల్లో బౌద్ధ భిక్షువుల నివాస గృహాలను గుర్తించారు.స్తూపం సమీపంలోని నిదానంకత్తువ (చెక్ డ్యాం) వద్ద మత్స్యకారులకు2001లో అవలోకేతేశ్వర (బుద్ధుని నిలువు ప్రతిమ) పంచ లోహ విగ్రహం లభ్యమైంది.దీన్ని సాలార్జంగ్ మ్యూజియంలో భద్రపరిచారు. నేలకొండపల్లి,ముజ్జుగూడెం మధ్య బాలసముద్రం చెరువు పక్కనే రెండెకరాల విస్తీర్ణంలో స్తూపం విరాజిల్లుతోంది.స్తూపంలో ధ్వంసమైన భాగాలు, ఆకృతిని 2009లో ప్రత్యేక ఇటుకలతో పునర్ని ర్మించారు.ప్రస్తుతం రూ.2.75 కోట్లతో సందర్శకులకు అతిథిగృహం, మ్యూజియం,వస్తు ప్రదర్శనశాల,ఉద్యాన వనం తదితరాలను అభివృద్ధి చేసేందుకు పురావస్తు పర్యాటక,బుద్ధవనం ప్రాజెక్టు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.వీటికి ఆగస్టులో టెండర్లు ఖరారయ్యాయి. పనులన్నీ పూర్తయితే తెలంగాణలో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే మరో బౌద్ధ క్షేత్రంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## పంచముఖ శంకరుని విగ్రహం ఆవిష్కరణ



**అల్వాల్, అక్టోబర్ 23 (నినాదం)** కార్తిక మాసం పురస్కరించుకొని శ్రీ ఉమా చంద్ర మౌళీశ్వర ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచముఖశంకరుని విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది కృష్ణమూర్తి. ఉమా చంద్రమౌళీశ్వర ఆలయం దేవుని ఆల్వాల్లో పంచముఖ శంకరుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహ దాత మాచిరాజు జోగిరాజు. పెద్ద ఎత్తున భక్తులు చేశారు ఈ కార్యక్రమంలో శశిధర్ పంతులు, మురళి పంతులు, శ్రీధర్ పంతులు భక్తులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్



**కాప్రా, అక్టోబర్ 23 (నినాదం):** మీర్పేట్-హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని మ్యాన్ హోల్స్ చుట్టూ కాంక్రీట్ వేసి దృఢంగా ఉండేలా చూడాలని, భారీ వాహనాలు వచ్చినప్పుడు తొందరగా పాడవకుండా ఉంటుందని, రోడ్డు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, అమరేంద్రబాబు, మురళీ చారి, అశోక్ రెడ్డి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు సైబర్ క్రైమ్ సేఫ్టీ పట్ల అవగాహన


అల్వాల్, అక్టోబర్ 23 (నినాదం) బాలికలు సైబర్ క్రైమ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద అన్నారు.నేరెళ్ల శారద తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ మరియు వి వి ఆర్ గ్రూప్ విన్నమనేని విష్ణు రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం బొల్లారం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. వారికి సైబర్ క్రైమ్ సేఫ్టీ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు విద్యార్థులకు ఆర్గానిక్ ఫుడ్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు ముఖ్య అతిథిగా నేరెళ్ల శారద, మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే కాలే





**చేవెళ్ళ అక్టోబర్ 23(నినాదం):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మునిసిపాలిటీ చిలుకూరు,హిమాయత్ నగర్, మొయినాబాద్వ, పట్టణంలో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతిపేదవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుందన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి”రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే జారె

### మినీ స్టేడియం, నూతన వెటర్నరీ భవనాల కొరకు వినతి

**దమ్మపేట, అక్టోబర్ 23 (నినాదం):** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రిడల శాఖల మరియు కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ని గురువారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు, అలాగే నియోజకవర్గంలో శిదిలావస్థలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రుల స్థానంలో నూతన వెటర్నరీ ఆసుపత్రుల భవనాలను మంజూరు చేయాలనీ వినతి పత్రం అందజేశారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24 అక్టోబర్ 2025




## యాదవ కులస్తుల రాజకీయ శిక్షణ తరగతులు
# జయప్రదం చేయండి

**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** యాదవ కుల బంధావులందరు, కలిసి ఈనెల 24, 25 తేదీలలో జరిగే ఉమ్మడి జిల్లా యాదవుల రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ విజ్ఞప్తి చేసింది. కరీంనగర్ పట్టణ అధ్యక్షులు గాలి రవియాదవ్ ఆధ్వర్యంలో గురువారం రోజున జరిగిన పత్రికా సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు దుంద్ర రాజయ్య యాదవ్, నగర అధ్యక్షులు గాలి రవియాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, బండి మల్లయ్య యాదవ్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు పోటీ చేసి మేమెంతో మాకు అంత సీట్లు గెలవాలని రాజకీయంగా ఎదగాలని కోరుతూ, రాజకీయ శిక్షణ శిబారాన్ని, సౌగాని కొమురయ్య యాదవ్ అరవింద ఫామ్, కాదరగూడెం లో యాదవ్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో యాదవులు గొర్లకు, బర్లకు కాకుండా అన్ని విధాలలో ముందుకు పోవాలి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభాలో మనది రెండో స్థానం ఉన్నాం. అత్యధిక జనం ఉన్న గ్రామాల్లో మండలాల్లో ఎంపిటీసీ, జడ్పిటిసి, సర్పంచి, ఎంపీపీ గెలిచి హక్కులను సాధించుకోవాలని ఇంత గొప్ప అవకాశాన్ని కరీంనగర్ ఉమ్మడి జిల్లా తరఫున పెట్టి నందుకు సౌగాని కొమురయ్య యాదవ్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ రాబోయే రోజుల్లో సౌగాని కొమురయ్య యాదవ్ కు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ గా టికెట్ కూడా ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్, ఉడుత రత్నాకర్ యాదవ్, నరసయ్య యాదవ్ వేణు యాదవ్, సంపత్ యాదవ్ నాయకులు సందబోయిన ప్రసాద్ యాదవ్, బబ్బూరి కుమార్ యాదవ్, ముంజ రాజేందర్ యాదవ్, గాదం పర్శరాములు,బండ చంద్రయ్య, బొల్లవేణి శంకర్, గోనే మల్లేష్ యాదవ్, గాలి రమేష్ యాదవ్, జింక రవి,జిట్టవేణి పర్శరాములు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు కేంద్ర
# బీజేపీ ప్రభుత్వంపై ఉద్యమించాలి

**రిజర్వేషన్ సాధనకై ఐక్య పోరాటాలు చేపట్టాలి..**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**




**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచే వరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున స్థానిక కరీంనగర్ నగరంలోని కృషి భవన్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీసీల ద్రోహులు ఎవరనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమన్వయకర్తగా వ్యవహరించిన అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును,ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే బీసీ రిజర్వేషన్లు సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని కోరారు.అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ ఆరు మాసాలు గడిచినప్పటికీ ఎటు తేల్చకుండా ఉండడంతో మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు.ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందని అన్నారు.రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా? అని ప్రశ్నించారు..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే అనే విషయాన్ని అందరూ గుర్తించాలని జోజి రెడ్డి అన్నారు..బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. ప్రజాతంత్ర వాదులు,అభ్యుదయ సంఘాలు, బీసీ సంఘాలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమైన బిజెపిని గ్రామ గ్రామాన ఎండగట్టాలన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి రాజకీయ సమాధి చేయాలన్నారు. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగ సవరణ చేస్తే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.50 శాతం పరిమితి ఎత్తేస్తే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం కూడా ఉండదన్నారు.మతోన్మాద, రాజ్యాంగ వ్యతిరేక, బీసీ వ్యతిరేక పార్టీ బిజెపినే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు కేంద్ర ప్రభుత్వంపై ఆందోళన పోరాటాలు తీవ్రతం చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఢిల్లీ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీల,ఇండ్లు ముట్టడించాలి. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ చట్టం చేసి రాజ్యాంగ సవరణ చేయాలి.భవిష్యత్ కార్యాచరణకు అనుగుణంగా పార్టీలను ప్రజాసంఘాలను బీసీ సంఘాలను కలుపుకొని గ్రామ గ్రామాన బిజెపిని ఎండగట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి,ఏఐఎస్బి కేంద్ర కమిటీ సభ్యుడు కె తేజ్ దీప్ రెడ్డి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. పద్మాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పురమల శ్రీనివాస్,బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, టీజేఎస్ ప్రతినిధి కర్రీ సతీష్ యాదవ్,బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మల్లేశం పటేల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాణి, బీసీ సంఘం మహిళా నాయకురాలు గందె కల్పన, గంగిపల్లి అరుణ, భాగ్యలక్ష్మి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కోనేటి నాగరాణి, కుల సంఘాల జేఏసీ చైర్మన్ జిఎస్ ఆనంద్ గౌడ సంఘం నాయకులు గుడిశాల రమేష్ గౌడ్, మంద వెంకన్న గౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్,సిపిఎం నాయకులు జి. సత్యం, అరవింద్, వినయ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు, సత్యారావు శ్రీనివాస్, తిరుపతి, భానుచందర్, మహేష్, నాగరాజ్, గంగిపల్లి, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా క్యాండిల్ ర్యాలీ

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గురువారం జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా అమరులైన పోలీసుల ఆత్మ శాంతి కోసం క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులే అని వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు సతీష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ఆవాస పాఠశాల సమీపంలో గేదెలను మేపుకుంటున్న సిరాజ్ అనే వ్యక్తిపై ఐదుగురు యువకులు దాడి చేసినాడని సిరాజ్ తండ్రి జహీర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో సిరాజ్ అనే వ్యక్తి తన గేదెలను మేపుకుంటూ ఉండగా అతివేగంతో ప్రయాణిస్తున్న తూడి లక్ష్మీప్రసాద్ రాజేష్ తూర్పాటి దేశ్వాంత్ పిట్టల అజయ్ చల్ల రాజు అనే వ్యక్తులు తమ ద్విచక్ర వాహనాలపై వేగంగా వస్తుండగా మెల్లగా వెళ్లండి అని సిరాజ్ చెప్పడంతో ఆవేశానికి గురైన యువకులు అతని చేతిలోని కర్రను లాక్కొని కొట్టినట్లు సిరాజు తండ్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. అంతేకాకుండా అదేదారులు వెళ్తూ దేవేందర్ రాగానే వ్యక్తిని కూడా కర్రతో కొట్టినారని వారు ఫిర్యాదు చేయగా ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.



## పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నాడైనా నేడైనా పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే**

**కరీంనగర్ కార్ఖానా గడ్డలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** పేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నది దమ్మున్న కాంగ్రెస్ ప్రభుత్వమేననీ, ఇందిరమ్మ ఇండ్లకు కేరాఫ్ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నాడైనా నేడైనా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ పాలకులు 10 ఏళ్ల కాలం పాటు అధికారంలో ఉన్నా ఒక్క ఇంటి నిర్మించలేకపోయారనీ, పేదల ఓట్లను దండుకొని వారిని మోసం చేశారని మండిపడ్డారు. గురువారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీ రోడ్డులోని కారా￼నా గడ్డ లో కాసారపు వనిత, ప్రవీణ్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు వెలిచాల రాజేందర్ రావు తన చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ పదేళ్ల కాలం నుంచి పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తు న్నారనీ వారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజం చేసి చూపిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు అందించడం గొప్ప నిర్ణయం అని పేర్కొన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని రాజేందర్రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా కానుకగా 4000 ఇండ్లను మంజూరు చేశారనీ, కొద్ది రోజుల్లో మరో నాలుగు వేల ఇండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయనున్నారని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని చెప్పారు. పేదలందరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజేందర్ రావు స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పాటుపడుతున్నదని పేర్కొన్నారు. పేదలంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రాజేందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి బాలరాజు, గండి శ్యాము, తాండ్ర శంకర్, కాసారపు కిరణ్, గండి గణేష్ గసికంటి కుమార్, జాగిరి సాగర్, నీర్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థ సేవకుడు
# అంబాల రజనీకాంత్

**కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్...**

**ఘనంగా పునర్జన్మ వ్యవస్థాపకుడి జన్మదిన వేడుకలు**

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన నిస్వార్థ సేవకుడు పునర్జన్మ వ్యవస్థాపకుడు అంబాల రజనీకాంత్ జన్మదిన వేడుకలు పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ రజనీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపునర్జన్మ వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల రజిని కాంత్ జన్మదినం సందర్భంగా శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పునర్జన్మ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి ఆపద సమయంలో రక్త దానం చేసిన గొప్ప సామాజిక వేత్త రజనీకాంత్ అని కొనియాడారు. అభిమానం అనేది ప్రజల గుండెల్లో నుండి రావాలని అలాంటి అభిమానాన్ని సంపాదించుకున్న మంచి మనసున్న వ్యక్తి రజనీకాంత్ అని అన్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఉగాది పండగ రోజున అనాధ పిల్లల మధ్య వేడుకలు జరుపుకోవడం రజనీకాంత్ కు అలవాటని అన్నారు. ఈ పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం రాజుపోచయ్య, సదానంద, రాకేష్, శ్రీకాంత్, సాయిరాం, కార్తీక్, రాకేష్, సందీప్, వినయ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలను రద్దు చేయాలి

**ఆదివారం తరగతులు నిర్వహిస్తున్నంటి ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి**

**పాలేరు అక్టోబర్.23 (నినాదం):** తిరుమల పాలెం,మండల విద్యాశాఖ,అధికారికి,ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, పాలేరు డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్ కుమారు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక బాధపడుతున్న విద్యార్థి విద్యార్థినులు సమస్యలతో బాధపడుతున్న కారణంగా, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ తిరుమల పాలెం మండల విద్యాశాఖ అధికారికి,విన్నత పత్రం ఇవ్వడం జరిగింది.ప్రాథమిక పాఠశాలలోలలో చదువుతున్న చిన్నారులకు తాగునీరు మరియు మూత్రశాల్లు మరుగుదొడ్లు వంటి సదుపాయాలు కూడా లేగకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారు.తక్షణమే ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మొదటిషాల్లో మరుగుదొడ్లకి ప్రత్యేకమైన నిధులు కేటాయించి, విద్యార్థుల సంఖ్య అనుకూలంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు తరగతి గదుల్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ,డిమాండ్ చేసింది.ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు విచ్చలవిడిగా వసూలు చేస్తూ ఆదివారం కూడా విద్యార్థులకు సెలవు ప్రకటించినప్పటికీ ప్రైవేట్ పాఠశాలలు శని, ఆదివారం,పండగ సందర్భాల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్నారు.ఈ ప్రైవేట్ పాఠశాలపై ఈ మండల విద్యాశాఖ అధికారి తక్షణమే పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలి.గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలి ప్రభుత్వ పాఠశాలలో మాలిక వసతుల కోసం నిధులు కేటాయించాలి,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి.ప్రభుత్వ విద్యారంగం



బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలి.మధ్యాహ్నం భోజనానికి నాణ్యత లోపిస్తుంది. ప్రత్యేకమైనటువంటి నిధుల్ని పెరిగిన ధరలకు అనుకూలంగా ఆ యొక్క నిధుల్ని పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని.చెప్పేసి ఈ మండలంలోని విద్యార్థులు అందరికీ ఎస్,ఎం,ఎస్ హాస్టలను,ఏర్పాటు చేయాలని చెప్పేసిది తిరుమలయపాలెం మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల అనుసరణంగా ఎస్ఎంఎస్ప ప్రభుత్వ పాఠశాలలో మాలిక వసతుల కోసం నిధులు కేటాయించాలి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి ప్రభుత్వ విద్యారంగంపై విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలి మధ్యాహ్నం భోజనానికి నాణ్యత లోపిస్తుంది.అని డిమాండ్ చేశారు ప్రత్యేకమైనటువంటి నిధుల్ని ఇప్పుడు పెరిగిన ధరలకు అనుకూలంగా ఆ యొక్క నిధుల్ని పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు.ఈ మండలంలోని విద్యార్థులు అందరికీ ఎస్ఎంఎస్ హాస్టల్ను ఏర్పాటు చేయాలని.అది తిరుమలయపాలెం మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల అనుసరణంగా ఎస్,ఎం,ఎస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## రామచంద్రరావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన బీజేపీ శ్రేణులు

**గో రక్షకుడు సోనుపై ఎంఐఎం దుండగులు జరిపిన కాల్పులను నిరసిస్తూ, కరీంనగర్లో బిజెపి శ్రేణుల ఆందోళన**

**రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**రాష్ట్రంలో గన్ కల్చర్‌ను ప్రోత్సహిస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** గోరక్షకుడు సోను ప్రశాంత్ పై ఎంఐఎం దుండగులు తుపాకీతో జరిపిన కాల్పులను నిరసిస్తూ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ కరీంనగర్ బిజెపి శ్రేణులు తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇట్టి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో గన్ కల్చర్ ను ప్రోత్సహిస్తుందన్నారు. రౌడీ షీటర్లకు లైసెన్స్ ఇచ్చి , గుండాయిజం ను ప్రోత్సహించే దిశలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కళ్ళముందే కనిపిస్తుందన్నారు. ముఖ్యంగా గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను పై ఎంఐఎం గుండాలు తుపాకీతో కాల్పులు జరపడంపై ఆయన తీవ్రంగా ఫైర్ అయ్యారు. గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న కార్యకర్తపై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై, హిందువుల మనోభావా లపై దాడిగా పరిగణిస్తున్నామన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎంఐఎం గుండాల అరాచకాలు , అక్రమ గో మాంసం రవాణా, మాఫియా దౌర్జన్యాలు పెరిగిపోయయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆయన ఘాటుగా విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్తులను కాపాడుతుందని, అందుకే గుండాలు రెచ్చిపోతున్నారన్నారు. గోరక్షకుడు పై కాల్పులు చేసిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తుందని ఆయన మండిపడ్డారు. ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ స్నేహానికి ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతో ఎంఐఎం గుండాలు రెచ్చిపోతున్నారని, గోరక్షకుల పై కాల్పులకు కూడా తెగబడుతున్నారన్నారు. గోరక్షకుడు పై కాల్పులు జరపడం సంచలన విషయమైతే , ఎంఐఎం దుండగులకు ప్రభుత్వం వంతపడే పరిస్థితుల్లో ఉండడం దుర్మార్గమన్నారు. గోరక్షకుడు పై కాల్పులు జరిపిన దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గోరక్షకుడు సోను పై కాల్పులు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర డిజిపిని కలవడానికి వెళ్లిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిలపు రమేష్ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , కొట్టే మురలీకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , దండు కొమురయ్య , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్ , అనుప్, లెక్కల వేణుగోపాల్ , మహిళా నాయకురాలు మామిడి చైతన్య , గాజుల స్వప్న , నాయకులు లడ్డు ముందడ, రాజు, సురేష్, వాసు లతో పాటు కరీంనగర్ పట్టణ జోన్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు , వివిధ మోర్చాల బాధ్యులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ గోల్డ్ బ్రదర్స్ రక్షణ శాఖ పిల్లలకు ఆర్థిక ప్రోత్సాహకం

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23,(నినాదం):** పోలీస్ అమరవీరుల స్మారక దినం వారోత్సవాల సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన హెూంగార్డులు, మర ణించిన హెూంగార్డుల కుటుంబాలకు చెందిన 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు నవీన్ గోల్డ్ బ్రదర్స్ సౌజన్యంతో ఆర్థిక సహాయం అందించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యం ఒక్కో విద్యార్థికి ?10,000 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. నిర్మల్ జిల్లాకు చెందిన పోలీసు కుటుంబంలో జన్మించిన నవీన్ స్థాపించిన నవీన్ గోల్డ్ బ్రదర్స్, సామాజిక బాధ్యతగా ఈ సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. ప్రోత్సాహం అందుకున్న విద్యార్థులలో కొందరి ప్రతిభ వివరాలు జాదవ్ దివ్య NEET లో 485 మార్కులు సాధించి ప్రస్తుతం MBBS చదువుతోంది. ఆర్. లావణ్య ఇంటర్మీడియట్‌లో గ్రేడ్-A సాధించి, ఐఐటి మొదటి సంవత్సరం చదువుతోంది. మెంగ అనన్య 8వ తరగతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ Center of excellency సీటు సంపాదించింది. మరో ఆరుగురు విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి B-Tech చదువుతున్నారు. ఇంకా LLB, ఫార్మసీ, డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులు, అలాగే SSC లో మెరిట్ గ్రేడ్ సాధించి ఇంటర్ చదువుతున్న 8 మంది విద్యా ర్థులు ఈ ఆర్థిక సహాయం అందుకున్నారు. జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లా




డుతూ, "మా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పేద కు టుంబాలకు చెందిన సిబ్బంది పిల్లలు ఎంతో ప్రతిభావంతులుగా ఉన్నారు. వారి ప్రతిభను గుర్తించి, ఉన్నత విద్యలో మరింత రాణించేందుకు ఈ ప్రోత్సాహం అందించాం. ప్రజల భద్రత కోసం రాత్రింబగళ్లు కష్టపడే వారి కుటుంబాలకు మనం చేసే చిన్న సహాయం కూడా వారి భవిష్యత్తు నిర్మాణానికి దోహదం చేస్తుందని" తెలిపారు. గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చిన నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నవీన్ జ్యూవెలర్స్ యజమాని మాట్లాడుతూ, తాను కూడా పోలీస్ కుటుంబానికి చెందిన వ్యక్తిని కావడం వలన, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు ఎదుర్కొనే కష్టాలు తెలుసని, అందుకే వారి పిల్లలను ప్రోత్సహించాలనే ఆలోచనతో ఎస్పీ మేడమ్‌తో చర్చించి ఈ కార్యక్రమం అమలు చేశామని పేర్కొన్నారు. సహాయం పొందిన విద్యార్థుల ప్రతిస్పందనలో ఒకరు మాట్లాడుతూ, తమకు ఇలాంటి సహాయం ఇప్పటివరకు ఎవరూ చేయలేదని, ఎస్పీ



మేడం కి ఇంత గొప్ప ఆలోచన రావడం సంతోషకరమని తెలిపారు. "ఈ ప్రోత్సాహం మాకు ఎంతో ఆత్మవిశ్వాసం కలిగిస్తోంది. మా తల్లిదండ్రుల త్యాగం వృథా కాకుండా చదువులో మెరుగుపడేందుకు కృషి చేస్తాం" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యం ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎస్పీ కి , నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందుకున్న విద్యార్థులు (కొందరు): పి శ్రీనివాస్ (B.Tech), శృతిలయ (B.Tech), ఆర్ లావణ్య (*IIT*), జాదవ్ దివ్య (MBBS), ఐశ్వర్య (LLB), అనన్య (8వ తరగతి), దినేష్ (B. Tech), ఎం గంగామణి (ఇంటర్), ఎండి అయాన్ ఖాన్ (B. Tech) తదితరులు.

# ముంచిన సర్కారు మునగకపోదు..!

**వయసు మళ్ళిన.. పదునెక్కిన వ్యూహమే..!**

**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 24 (నినాదం) :** ముంచిన సర్కార్ మునగకపోదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నారు. ప్రభుత్వం కుదురుకునే వరకు బుజ్జగించి ఇప్పుడు బూడిద పూస్తారని గంటకు 200 కిలోమీటర్ల వేగంతో విరుచుకుపడుతున్నారు. జీవన్ రెడ్డి అధికార పక్షంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఆయన రివాజ్ మారదు. రాజకీయాల్లోనూ ఏజ్ బార్ కాకూడదన్న వింత విశ్వాసం పెద్దాయనది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వలసవాదులను కలుపుకొని ప్రభుత్వాన్ని నడిపిస్తుంది. ముఖ్యమంత్రి నుంచి అనేకమంది కీలక శాఖలో ఉన్న మంత్రులు కూడా ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారే. అలాంటప్పుడు జీవన్ రెడ్డికి ఎందుకు ఈ బేసిజాలని కాంగ్రెస్ లోనే చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో కౌలుదారులు పట్టేదారులట్టు ఎవరు ఉండరని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అయినా జీవన్ రెడ్డి లో మార్పు రాలేదు. కలిసి పని చేసుకుంటే నష్టమేంటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి వయసు మళ్ళిన నాయకులారా తొలగండి అంటూ నినదించారు. పార్టీ పిరాయింపులను ఏఐసి నుంచి పీసీసీ వరకు సపోర్ట్ చేస్తుంటే జీవన్ రెడ్డి ఒక్కరు మాత్రమే పార్టీ లైన్ కు ఎందుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే విమర్శలున్నాయి . కలిసి పని చేసుకుంటే జీవన్ రెడ్డికి వచ్చే నష్టం ఏంటి..? ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను తీవ్రంగా ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? 100 కోట్ల నిధులు నియోజకవర్గంలో ఖర్చు చేసిన కాంట్రాక్టర్ ఒక్కరికే దోసి పెడుతున్నారని జీవన్ రెడ్డి లెక్కలతో సహా ప్రజల ముందు పెడుతున్నారు. ఇందులో ప్రభుత్వాన్ని కూడా తప్పుపడుతున్నారు.ఎంతోమంది నాయకులు ఉన్నారు కానీ పత్రికల మీద జీవన్ రెడ్డి కి ఉన్నంత గౌరవం మరి ఎవరికి లేదు. పత్రికలు ఏమైనా చేయగలవని ఆయన విశ్వాసం చివరకు అవి కాంగ్రెస్ లో విబే దాలు కూడ సృష్టించగలవని నమ్ముతారు. జీవన్ రెడ్డి సమస్యకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ లేదా ఢిల్లీ ఏఐసీసీ పరిష్కారం చూపుతుంది .ఇది కాకుండా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పదేపదే ఎందుకు ఫిర్యాదు చేస్తున్నట్లు? జీవన్ రెడ్డి సమస్య కు పరిష్కారం మంత్రి పరిధిలో లేదు. ఇది జీవన్ రెడ్డి కూడా తెలుసు. నియోజకవర్గంలో తిరుగుతూ పట్టేదారు కౌలు దారు.. చేసుకున్నది, ఉంచుకున్నది, అంటూ జీవన్ రెడ్డి ఎందుకు ప్రచారం చేస్తున్నట్లు..? పెద్దాయన ఒక స్ట్రాటజీ తో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారా..? అవుననే సమాధానం వస్తుంది. ఇంకా ఎన్నికలకు మూడేళ్ల సమయం ఉంది. ఈసారి గట్టిగా దెబ్బ కొట్టాలని పెద్దాయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జీవన్ రెడ్డికి టికెట్ ఇస్తుందా..? అనుమానమే. గత ఎన్నికల్లోనే ఓల్డ్ లీడర్లను పక్కన పెట్టాలని ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో అయితే గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి అలుపు గుర్రాలకు ఇంటి అడ్రస్ తెలియజేసే ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తుంది. మరింత మంది ఫిరాయింపుదారులను పార్టీలో చేర్చుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ



నేపథ్యంలో పార్టీలోజీవన్ రెడ్డి భవితవ్యం ప్రశ్నార్థకమే. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పట్ల ఎప్పుడో నమ్మకం పోయింది. సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి కూడా ఆయన సుముఖంగా లేనట్లు తెలుస్తుంది. అందుకే నియోజకవర్గంలో తిరుగుతూ ఇప్పటి నుంచి ఆయనకు జరిగిన అన్యాయాన్ని ప్రచారం చేస్తున్నట్లు స్పష్టంగా కనబడుతుంది. దేవుడు మన్నించి మూడు సంవత్సరాలు బతికి ఉంటే ఆ తర్వాత లెక్క వేరే ఉంటుందని జీవన్ రెడ్డి తన ఆత్మీయుల వద్ద మనసులో మాట చెప్పినట్లు తెలుస్తుంది. ఏడు ఏడు పదులు దాటిన వయసులో రాజకీయంలో నరకం చూస్తున్నా జీవన్ రెడ్డి పూర్ణాయసుడిగా ఉండాలని ప్రజల వైపు నిలబడి కొట్లాడాలని కోరుకుందాం..!

## గోరక్ష చేస్తున్న ప్రశాంత్ సింగ్‌పై
# కాల్పులు జరపడం బాధాకరం

**రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** గోరక్ష చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరపడం బాధాకరం అని రవికుమార్ యాదవ్ అన్నారు. గో రక్షక్ కమిటీ సభ్యుడు ప్రశాంత్ సింగ్ పై తుపాకీతో కాల్పుల దాడికి నిరసనగా బీజేపీ ధర్నా చేపట్టగా పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. గురువారం యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్ ను కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ తో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షక్ కమిటీ సభ్యుడు ప్రశాంత్ సింగ్ పై ఒక పథకం ప్రకారం తుపాకీతో కాల్పులు జరిపి దాడి చేసిన ఇబ్రహీంను పట్టుకోవడం చేతగాని పోలీసులు వైఖరికి నిరసన తెలుపుతున్నామని అన్నారు. నిందితుడిని త్వరగా పట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. గో రక్షక్ సభ్యులను, బీజేపీ నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. మనం ప్రజాస్వామ్యంలో బ్రతుకుతున్నామా లేక రౌడీలు గుండాల రాజ్యంలో బ్రతుకుతున్నామా అనే సందేహం వస్తుందన్నారు. గో రక్షకులు గోవులను కాపాడుతూ పోలీసులు చేయాల్సిన పని స్వచ్ఛందంగా వారు చేస్తుంటే వారికి అండగా నిలవాల్సిన పోలీసులు వారిపై కేసులు పెడుతూ బెదిరించడం మంచి పద్ధతి కాదని హితవుపలికారు. ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ కాల్పులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యం, సామరస్యాలలో ఆహారం కీలకం

**గీతంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం**

**పలు ఆహ్లాదకర పోటీలలో పాల్గొన్న విద్యార్థులు**



**పటాన్ చెరు. అక్టోబర్. 23(నినాదం) :** రుద్రారం గీతం లో ఆరోగ్యం, స్థిరత్వం, ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్సహిం చడంలో ఆహారం యొక్క కీలక పాత్ర గురించి అవగాహన పెంచే లక్ష్యంతో హైదరాబాదు రుద్రారం లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం-2025ను ఘనంగా నిర్వహించారు. ప్రజలు, భూగోళాన్ని ఏకం చేసే ఆహారం యొక్క శక్తి ఇతివృత్తంగా ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని లైఫ్ సైన్సెస్ విభాగం ఏర్పాటు చేసింది. ఈ వేడుకల ప్రారంభోత్సవంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా, లైఫ్ సైన్సెస్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు, పోటీలలో



విద్యార్థులు చురుకుగా పాల్గొని, విలువైన అనుభవాన్ని పొందాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు. జ్ఞానాన్ని పంచుకోవడం, సృజనాత్మకత, ఉత్సాహంగా సాగిన ఈ వేడుకలను, సమాచారం, వినోదంతో నిండిన కార్యకలాపాల మేలు కలయికగా రూపొందించారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రెజెంటేషన్, ఆహార కల్తీని గుర్తించే ప్రదర్శన, ఆహార శుద్ధి నమూనాలు, పోషకాహారంపై అవగాహన, వ్యర్థాల నుంచీ వినియోగంలోకి, ఆహారం-నిజాలు, అపోహలు వంటి చైతన్యపరచే కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ఆహార భద్రత, పోషకాహారం, స్థిరత్వంపై ఆచరణాత్మక, లోతైన అవగాహ నను కల్పించాయి. వీటికి అదనంగా ఫుడోగ్రఫీ, గ్రాబ్ ఇట్, సెన్సరీ క్వెస్ట్, పుష్-అప్ పోటీ, హెడ్స్ అప్, క్రాస్ వర్డ్స్ వంటి సరదా కార్యక్రమాలు ఈ వేడుకలలో ఉత్సాహాన్ని పెంచడం తో పాటు శక్తివంతమైన స్ఫూర్తినిచ్చాయి. ఆయా పోటీల విజేతలకు ఉత్తేజకరమైన బహుమతులతో పాటు ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**బాధ్యతారహితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**ఆహార నాణ్యతపై దృష్టి,**

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**పది ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయల నజరానా**

**స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 23 (నినాదం) :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటశాల, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఎవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు చదువుతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో ముందుకు సాగేందుకు విద్యే మూలం అని సూచించారు.
కలెక్టర్ ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. ఆహార పదార్థాల నిల్వలు, పరిశుభ్రత, వంట సామాగ్రి పరిస్థితి వంటి



అంశాలను పూర్తిగా తనిఖీ చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చిపెట్టాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయాల చొప్పున బహుమతి అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. సమస్యలను అధిగమించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుకు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యానందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తు పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలి, ప్రభుత్వం నుండి సరిపడా రేషన్ సరఫరా జరుగుతుంది. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి. అలసత్వం



ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.అలాగే వంట సిబ్బందికి బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసి సిద్ధం చేయాలని, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి, వాటిని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు ఉండాలి, సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి పెట్టాలి. కష్టాలు వచ్చినా చదువును పక్కన పెట్టకండి, విద్యార్థులు విషయాన్ని అర్థం చేసుకుంటూ విద్య నేర్చుకుంటేనే మీరు భవిష్యత్తులో విజయవంతం అవుతారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధన పద్ధతులు అవలంబించాలి. విద్యార్థుల అభ్యాస స్థాయిని అర్థం చేసుకొని ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని యాదమ్మ, స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వీరభద్రం, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## రోడ్లు విస్తరణతో ఊపిరిపించుకుంటున్న
# ఖమ్మం నగర వాసులు

**రోడ్డు ఆక్రమించిన షాపులను తొలగిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు**

**విస్తరణ పనులకు ముందుకు వస్తున్న గృహ యజమానులు**



**ఖమ్మం, అక్టోబర్ 23(నినాదం):** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్న 60 అడుగుల రోడ్డుతో పాటు, పోస్ట్ ఆఫీస్ రోడ్డును వెడల్పు చేసి అభివృద్ధి చేయడానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో, సంబంధిత దుకాణ యజమానులు మరియు గృహ యజమానులకు మున్సిపల్ అధికారులు సమాచారం ఇచ్చి, తమ తమ షాపులు గృహాలను తీసుకోవాలని సూచించారు. రోడ్డును ఆక్రమించిన దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తిచేయడానికి సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నారు. రోడ్డు వెడల్పు పెరగడం ద్వారా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు సులభమైన రాకపోకలు సాధ్యమవుతాయి. ఖమ్మం నగర అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ సహకరించాలని, నగరాన్ని శుభ్రంగా, సుందరంగా ఉంచడంలో భాగస్వాములుగా నిలవాలని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు ఘనస్వాగతం



**వికారాబాద్, అక్టోబర్ 23( నినాదం):** విదేశీ పర్యటన ముగించుకుని గురువారం స్వదేశానికి తిరిగి వచ్చిన శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ నాయకులు ఆయనకు శాంషాబాద్ విమానా శ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు.

# మార్కెట్ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మార్కెట్ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, వెజిటేబుల్ మార్కెట్ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో నూతనంగా చేపడుతున్న పునర్నిర్మాణం పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెజిటేబుల్ మార్కెట్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సుందరీకరణతో ఆదర్శంగా తీర్చితిద్దుతామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తించి పనులు చేపడుతున్నామని అన్నారు. వినియోగదారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, మార్కెట్ లో స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, కే రాంచందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, రషీద్, అజీమ్, అస్లాం, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు, అజామ్, సాయి, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## మార్కెట్‌లో పునర్నిర్మాణం పనులను పర్యవేక్షించిన
# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కె ట్ లో నూతనంగా చేపడుతున్న పునర్నిర్మాణం పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖ పూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరీకరణతో మార్కెట్ ను ఆదర్శంగా తీర్చితిద్దుతామని వారు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తించి పనులు చేపడుతున్నామని అన్నారు. మార్కెట్ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, కే రాంచందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్య క్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, రషీద్, అజీమ్, అస్లాం, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు, అజామ్, సాయి, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సదర్ పండుగ వేడుకలు

**కావలి మనిత్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ఆధ్వర్యంలో దున్నపోతుల ఆట**



**చేవెళ్ళ అక్టోబర్ 23 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో సదరు పండుగ కన్నుల పండుగ సాగింది. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో కావలి మణీత్, యా దవ్ గొంగుపల్లి శ్రీపాల్ యాదవ్ నేతృ త్వంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు,నాయకులు ఉత్సా హంగా పాల్గొ న్నారు.పండుగ సందర్భంగా దున్నపోతుల ఆటలు, సాంప్రదాయ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సదర్ పండుగ చూడు... దున్నపోతుల ఆట చూడు... అంటూ చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ నీపద్యంలో గోంగుపల్లి శ్రీ పాల్ మాట్లాడుతూ:-సదర్ పండుగ మన యాదవ సమాజ ఆత్మ గౌరవానికి ప్రతీక, అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుష సత్తయ్య గౌడ్, షాబాద్ రాములు కావలి కృష్ణయ్య, కావలి మణీత్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ సాయికుమార్, రమేష్ గౌడ్, రవితేజ, కావలి కృష్ణ, షాబాద్ అనిల్, షాబాద్ కిట్టు, గొంగుపల్లి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24 అక్టోబర్ 2025

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి
# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కోదాడ, అక్టోబర్ 23 (నినాదం):** అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిమెట్ల రామకృష్ణ, రెండవసారి ఎన్నికైన ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో,ఆ పార్టీ నాయకులు గురువారం మండల కేంద్రంలో పుష్ప గుచ్చాలు అందజేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పత్రికా రంగంలో ప్రజా సమస్యలపై నిరంతరం మంచి కథనాలను రాస్తూ అనేక సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.తప్పనిసరిగా పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్,గౌరవ అధ్యక్షులు కొలిచలం శ్రీను,గౌరవ సలహాదారులు బూర సత్యనారాయణ,కోశాధికారి శ్రీరామ్ రవి,బానోతు రవి,బొజ్జగూడెం తండా మాజీ సర్పంచ్ బానోతు వెంకటేశ్వర్లు,నాయకులు కృష్ణ నాయక్,హట్యా నాయక్,శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## 17 వ రోజు అన్న ప్రసాద వితరణ



**కోదాడ, అక్టోబర్ 23(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 17వ రోజు గురువారం 500పైగా అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా శాంతినగర్ మాజీ సర్పంచ్ బద్దం పుల్లారెడ్డి యశోద, వారి కుమారుడు బద్దం కోటిరెడ్డి పుట్టినరోజు సందర్భంగావ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి,బద్దం పుల్లారెడ్డి,ఉపేందర్ రెడ్డి, హబీబ్,పి. వీరయ్య, యరసాని కుమార్,పాలిక నరసింహారావు, కే.కిషన్ రావు, గొల్ల పునయ్య గాదం శ్రీను తోకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబు మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
### -టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



**కోదాడ, అక్టోబర్ 23(నినాదం):** తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో ఈనెల 25 న హుజూర్నగర్ లో నిర్వహించే మెగా జాబుమేళాను కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ సహకారం తో హైదరాబాద్ వెళ్లకుండానే హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ నిరుద్యోగ యువకులకు 150 ప్రైవేటు సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5 వేల ఉద్యోగ అవకాశం కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఉత్తమ్ దంపతులు ముందుచూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు అవకాశాన్ని కల్పించేందుకు జాబు మేళ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో సకాలంలో చేరుకొని మెగా జాబు మేళాలో పాల్గొనాలని కోరారు.

## అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, అక్టోబర్ 23 (నినాదం) :** మండలంలోని వి.టి నగర్ లో ఉన్న శబరి కొండ పై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గురు స్వామి చందర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నేనా వద్ద బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఇడుకుల ఎట్టయ్య గురుస్వామి కుమారులు ఇడుకుల భరత్ గురుస్వామి, ఇడుకుల రాము ఆధ్వర్యంలో సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు శబరిమలైకి పాదయాత్ర చేసి స్వామిని దర్శించుకోవాలని భక్తి ప్రపత్తులతో కూడిన మహా సంకల్పంతో ప్రారంభించిన మహా పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోషతో పాదయాత్ర చేస్తూ వెళ్తున్న భక్తులకు స్వామివారి దర్శన భాగ్యంతో దీక్ష విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, ముక్కామల వెంకటయ్య, ప్రవీణ్ గురు స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మకు పూజలు చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**మునుగోడు అక్టోబర్ 23 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం పెద్ద చెరువు నిండి అలుగు పోసిన సందర్భంగా గురువారం రోజున చెరువు కట్ట మీద శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలుగు లో గంగమ్మ తల్లి కి పసుపు కుంకుమ లతో అంకురార్పణ చేయడం జరిగింది, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ, సైదులు గౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, నాయకులు పాశం కృష్ణ, ముదిరాజ్, లంధగిరీ వెంకటేశం, గుండె బోయిన ఐలయ్య, దేశెట్ల భిక్షం యాదవ్, గోపనబోయిన మహేష్ యాదవ్, గుండెబోయిన రాజు యాదవ్,దేశట్ల లింగస్వామి యాదవ్, తోటకూర రాములు యాదవ్, గొడుగు సత్తయ్య ముదిరాజ్, రాచకొండ భాస్కర ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

## బుపా ఆసియా పసిఫిక్ చీఫ్‌తో భేటీ



**మెల్‌బోర్న్, అక్టోబర్ 23 (నినాదం):** బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి లతో మంత్రి నారా లోకేశ్ మెల్‌బోర్న్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్ మాట్లాడుతూ... లండన్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆరోగ్య బీమా, డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోమ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌తో మంత్రి నారా లోకేశ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయని, గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్‌పై పని చేయాలన్నారు. ఏపీలో 1053 కి.మీ సువిశాల తీరం ఉందని, విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీ యువతకు గ్రీన్ జాబ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు సహకారం అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు
# ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

**నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 23 (నినాదం ) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.గురువారం ఆమె నార్కెట్ పల్లి మండలం ,చౌడంపల్లి,నెమ్మాని శివారులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,ఐ కె పి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం, లారీలు, సామాగ్రి, సౌకర్యాల వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత దాన్యం వచ్చిందని కనుక్కోగా వర్షం కారణంగా ప్రతిరోజు మిల్లులకు ధాన్యం పంపలేకపోతున్నామని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని,వర్షం తగ్గినప్పుడు సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు లారీ కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, నాణ్యత ప్రమాణాలతో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే పంపించాలని, అదేవిధంగా మరుసటి రోజు, రాబోయే వారం రోజుల్లో మిల్లులకు పంపే ధాన్యాన్ని అంచనా వేసి లారీలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు.



స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఓ వై అశోక్ రెడ్డి, డిఆర్డీఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా..
# వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత



**సిద్దిపేట(నంగునూర్)నినాదం:** నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెంబర్తి కొమురవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ మేరకు బాధిత కుటుంబానికి రూ. 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్ద గొల్లగుండెల్లి యాదయ్య, గుండెల్లి పెద్దాపురం, బండి మల్లేశం, బల్ల మల్లేశం, కాయిత కృష్ణ మూర్తి,పెంబర్తి శంకరయ్య,కొడెల రమేష్,చెరువు సత్యనారాయణ, ఉడుత నవీన్,గుండెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే బీసీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ ను సందర్శించిన కలెక్టర్



**కీసర, అక్టోబర్ 23, (నినాదం) :** తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్, వెస్ట్‌సైడ్ భోగారంను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతి, శిక్షణా కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణ, కృషి, ధైర్యంతో చదువుకుని సమాజంలో మార్పు తేవగల శక్తిగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ, నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, సమాన విద్యా అవకాశాలు అందించడంలో ప్రభుత్వ సంకల్పాన్ని మిక్కిలినేని మనూ చౌదరి పునరుద్ఘాటించారు.

## కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు జీడిమెట్ల డిపో నుంచి ప్రత్యేక బస్సు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి కార్తీక మాసం సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు, ఈ సౌకర్యాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రాలకు బయలుదేరే బస్సులు యాత్ర వివరాలు టికెట్ వివరాలను డిపో మేనేజర్ ఈ క్రింది విధంగా తెలిపారు.

1) అరుణాచలం మూడు రోజులు యాత్ర ప్యాకేజీ.
వాటిలో కాణిపాకం, గోల్డెన్ టెంపు ల్, కంచి నుండి అరుణాచలం చేరుకుంటారని టికెట్టు పెద్దలకు 4,500 ఆఫ్ టికెట్ చిన్న పిల్లలకు 2,400 గా నిర్వహించారు.
2) శ్రీశైలం ఒకరోజు యాత్ర లో భాగంగా మైసిగండి, శ్రీశైలం డ్యాం, శిఖర దర్శనం ఉంటుంద న్నారు. వీటికి టికెట్టు పెద్దలకు 1,500 పిల్లలకు 900గా నిర్ణయించామన్నారు.
3) విజయవాడ ఒకరోజు యాత్ర వాటిలో భాగంగా చెరువుగట్టు, విజయవాడ కనకదుర్గ ఆలయం దర్శనం ఉంటుందన్నారు. వీటికి టికెట్లు పెద్దలకు 1,500 పిల్లలకు 850 రూపాయలు.
4) వేములవాడ ఒకరోజు శ్రీ రాజరాజేశ్వర



స్వామి దర్శనం. వాటిలో భాగంగా ధర్మపురి, కొండగట్టు, వేములవాడ దర్శనం ఉంటుందన్నారు. టికెట్టు పెద్దలకు 1,200 పిల్లలకు 650గా టికెట్ ఉంటుందన్నారు.
5) జోగులాంబ, మహానంది యా గంటి దర్శనానికి ఒకరోజు ప్యాకేజీ. వాటిలో భాగంగా జోగు లాంబ అమ్మవారి దర్శనం, పురాతన బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ దర్శనం, పురాతన శివాల యం, బీచుపల్లి హనుమాన్ ఆల యం, మహానంది, చివరిగా యాగంటి దర్శనం ఉంటుంద న్నారు. వీటికి టికెట్టు పెద్దలకు 1,350 పిల్లలకు 750 రూపాయల టికెట్ ఉంటుందన్నారు.
6) జోగులాంబ, మంత్రాలయం దర్శనం ఒకరోజు ప్యాకేజ్. వీటిలో భాగంగా జోగు లాంబ దర్శనం, పురాతన బాలబ్రహ్మేశ్వర స్వామి దర్శనం, పురాతన శివాలయం టెంపు ల్, మంత్రాలయ శ్రీ రాఘ వేంద్ర స్వామి దర్శనం ఉంటుందన్నారు. వీటికి టికెట్టు పెద్దలకు 1,350 పిల్లలకు 700 రూపాయలు ఉంటుందన్నారు.
7) పంచారామాలు 3 రోజులు ప్యాకేజ్. వాటిలో భాగంగా ద్రాక్షా రామం, సమరలక్త, క్షీరారామం, భీమారం అరుణరామం క్షేత్రాలు ఉంటాయన్నారు. వీటికి టికెట్టు పెద్దలకు 3,500 పిల్లలకు 1,750 టికెట్ ఉంటుందని డిఎం వివరిం చారు.
8) సోమశిల ఒకరోజు ప్యాకేజ్.
అందులో భాగంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం, రాయికల్, మన్యంకొండ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, సింగం కోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, కురుమూర్తి వెంకటేశ్వర స్వామి, జటప్రోలు మదన గోపాల స్వామి దేవాలయం, కొల్లాపూర్ శ్రీ లక్ష్మీ దేవాలయం, సోమశిల శ్రీలత సోమేశ్వర స్వామి ఆలయ దర్శనం, 12 జ్యోతిర్లింగాలు, ఏడు నదుల ఆలయ సోమశిల దర్శనం ఉం టుందని దీనికి పెద్దలకు 1,350 పిల్లలకు 700 రూపాయలు టిక్కెట్టు నిర్ణయించినట్లు జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు పత్రికా ప్రకటనలో వివరించారు.

# మహిళ కనిపిస్తే ఆచూకీ తెలపండి

**చేవెళ్ల అక్టోబర్ 23(నినాదం):-** మతి స్థిమితం లెన్ని మహిళ తప్పిపోయిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలోని మహిళ,మహమ్మద్ జరీనా (38) తాను ఎప్పటిలాని ఊళ్లో ఇంటి వద్ద ఉండేది కానీ 20/10/2025 సోమవారం నాడు గ్రామంలో కనిపించక పోవడంతో అన్న తమ్ముళ్లు చుట్టుపక్కల బందువుల వద్ద వెతికిన కనిపించక పోగ చుట్టుపక్కల గ్రామ లోను ఆలూరు ఎనిక్కెపల్లి గేట్ చేవెళ్ల న్యాలట



రామన్నగూడ కొత్తపల్లి శంకర్ పల్లి,పరిసర ప్రాంతాల్లో వెతికిన కనబడలేదు కావున చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ధరించిన దుస్తులు వంటిపై బుర్రఖా ధరించి ఉంది చేతిలో తెల్లని బస్తా ఉంది. విలేజ్ వాళ్ళు చేవెళ్ల రహదారి వెంబడి వెళ్లినట్టు చెప్పడం జరిగింది.ఎవరికైనా ఈ వ్యక్తి కనిపించిన ఈ క్రింది నెంబర్ లకు తెలుపగలరు. 8897721900, 9949768609

## టీషర్ట్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు



**మల్హర్ అక్టోబర్ 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని ప్రతిష్టాత్మకంగా మొట్ట మొదటసారి వల్లెంకుంట గ్రామంలో ఐదు మండల స్థాయిలో నిర్వహిస్తున్న మలహర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ కు బి ఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్ మలహర్ మండల రాయల్ ఐకాన్ టీం కి టీషర్ట్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ అయూబ్ ఖాన్, వళ్లంకుంట మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, అడ్వాలపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అజ్మీరా శంకర్, మాజీ వార్డు మెంబర్ బానోత్ రాజేందర్, బానోత్ సమ్మయ,అజ్మీరా దేవేందర్, టోర్నీ ఆర్గనైజర్స్ మహేష్ రెడ్డి, గడ్డం ప్రేమ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మల్లారంలో గ్రామ సభ




**మల్హర్, అక్టోబర్ 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి బి.శ్రీజ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యదర్శి చేలకల రాజు యాదవ్ అధ్యక్షతన 2025-26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పై గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి హామీకి సంబంధించిన పనులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించేందుకు గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుష్మ, ఫీల్ సుమలత, కారోబార్ శ్రీకాంత్, ఉపాధి హామీ సిబ్బంది, మాజీ వార్డు సభ్యులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్రీజింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలి



**మల్హర్, అక్టోబర్ 23 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పులి రామన్న డిమాండ్ చేశారు. గురువారం చిన్నతూండ్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ధనవంతులను చేయాలనే దృక్పథంతో ఏర్పాటు చేసిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరు గార్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మానిఫేస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దళిత బంధు పథకం పేరును అంబేద్కర్ అభయహస్తం పథకం పేరును ప్రకటించి నేటికీ రెండేళ్లు గడుస్తున్నా పథకం అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దళితులను మోసం చేయడమేనని అన్నారు. దళితులను లక్షాధికారులను చేయాలనే సదుద్దేశంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడతగా హుజురాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేశారని తెలిపారు. ఆ తర్వాత రెండో విడత దళిత బంధు పథకం అమలు చేస్తున్న క్రమంలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో కలెక్టర్, ఈడి ఖాతాలో దళిత బంధు నిధులు విడుదల కాలేదన్నారు. దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు బట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లను కలిసి విన్నవించిన ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులు విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు పులిగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండ సీఎం సహాయ నిధి



**చేవెళ్ళ అక్టోబర్ 23(నినాదం ):-** పేదలకు అండ సీఎం సహాయనిధి అని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మన్మరి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్య నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధి 5 ఐదు లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ సత్యం తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.